# పేపర్-1

సమయం: 2.45 గంటలు గరిష్ట మార్కులు: 40

---

## విభాగం – I 4×4 = 16

1. కింది పేరాగ్రాఫ్‌ను చదివి భారతదేశంలో రుతుపవనాల ప్రభావం, వాటి తీరుతెన్నుల గురించి వ్యాఖ్యానించండి?

''భారతదేశంలో అత్యధిక వర్షపాతం నైరుతి రుతుపవన కాలంలో సంభవిస్తుంది. పశ్చిమతీరం వెంట పశ్చిమ కనుమల వల్ల ఈశాన్య ప్రాంతంలో ఎత్తైన కొండల వల్ల ఆ ప్రాంతాల్లో వర్షపాతం ఎక్కువగా ఉంటుంది. అరేబియా సముద్ర శాఖకి వర్షచ్ఛాయా ప్రాంతంలోనూ, బంగాళాఖాతం శాఖకి సమాంతరంగానూ ఉండటం వల్ల ఈ కాలంలో తమిళనాడులోని కోరమాండల్ తీరంలో అంతగా వర్షం కురవదు.''

(లేదా)

కింది పేరాగ్రాఫ్‌ను చదివి నీటి సక్రమ వినియోగానికి ప్రస్తుత చట్ట నిబంధనల్లోని లోపాలు ఎలా ప్రతిబంధకంగా మారాయో, వాటిని ఎలా సరిదిద్దాలో వ్యాఖ్యానించండి?

''భూగర్భ జలాలకు సంబంధించి ప్రస్తుత చట్టాలు ఇప్పటి పరిస్థితులకు అనువైనవి కావు. భూమి హక్కుకీ, భూగర్భ జలాలపై హక్కుకీ సంబంధం కలపడం అన్నది ఈ నియమాల్లో ఉన్న లోపం. భూమి కింద నుంచి తీసిన భూగర్భ జలాలపై ఆ భూమి యజమానికి హక్కు ఉందని భావించారు. దీని అర్థం భూగర్భ జలాలపై భూమి ఉన్న వాళ్లకే హక్కు ఉంటుంది. భూగర్భ జలాల నుంచి ఎంత నీటిని తోడుకుంటున్నారన్నదానిపై ఎలాంటి పరిమితి విధించలేదు.''

2. ఈ పట్టికను పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?

**2013లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు**

| దేశం | తలసరి ఆదాయం డాలర్లలో | ఆయుః ప్రమాణం సంవత్సరాలలో | సగటున గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్థాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

ఎ) పై పట్టిక, దానిలోని వివరాలు దేని గురించి తెలియజేస్తున్నాయి.


బి) తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటే మానవాభివృద్ధి సూచికలో ఆ దేశం ముందుంటుందా? నీ అభిప్రాయం ఏమిటి?

సి) ఆయుఃప్రమాణం అంటే ఏమిటి?

డి) మానవాభివృద్ధి సూచీలో భారతదేశంకంటే శ్రీలంక ముందు స్థానంలో ఉండటానికి కారణాలేమై ఉంటాయి?

(లేదా)

భారతదేశంలో రైతులు, వారు సాగు చేస్తున్న భూమి వివరాలు కింది గ్రాఫ్‌లో ఉన్నాయి.




పై గ్రాఫ్‌ను పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ఎ) పై గ్రాఫ్‌లోని బాణం గుర్తులు ఏమి సూచిస్తున్నాయి?

బి) భారతదేశంలో సాగుభూమి పంపిణీ ఏ విధంగా ఉంది?

సి) సాగుభూమి పంపిణీలోని వ్యత్యాసాలను తగ్గించాలంటే ప్రభుత్వం ఏయే చర్యలు తీసుకోవాలి?

డి) సాగుభూమి పంపిణీలో సమతూకం లేకపోతే ఏ విధమైన పరిణామాలు ఏర్పడతాయని నీవనుకుంటున్నావు?

3. జనాభా నిరంతర మార్పును విశ్లేషించండి? భారతదేశ జనాభా స్థిరంగా పెరగడానికి కారణాలు తెల్పండి?

(లేదా)

భారతదేశంలో సమానతతో కూడిన సుస్థిర వృద్ధి సాధించడానికి నీవిచ్చే సూచనలేమిటి?

4. మీకిచ్చిన భారతదేశ పటంలో కింది వాటిని గుర్తించండి?

ఎ) కర్కట రేఖ  బి) ఆరావళి పర్వతాలు  సి) సిక్కిం  డి) చెన్నై

(లేదా)


ఎ) నీలగిరి పర్వతాలు  బి) సిమ్లా  సి) కృష్ణానది ప్రవాహ మార్గం  డి) బంగ్లాదేశ్

## విభాగం – II  6×2 = 12

5. హిమాలయాలు ప్రస్తుతం ఉన్న స్థానంలో లేకపోతే భారత ఉపఖండ శీతోష్ణస్థితులు ఎలా ఉండేవి?

6. అక్షరాస్యతకు, వ్యవసాయాభివృద్ధికి మధ్యగల సంబంధం ఏమిటి? వ్యవసాయ వృద్ధి పట్టణాల ఆవిర్భావానికి తోడ్పడుతుందనేదానిపై నీ అభిప్రాయం ఏమిటి?

7. కింది క్లైమోగ్రాఫ్‌లను పరిశీలించండి?




ఎ) క్లైమోగ్రాఫ్‌లు వేటిని తెలియజేస్తాయి?

బి) ఢిల్లీ, చెన్నైల శీతోష్ణస్థితులను పోల్చి వాటిలోని తేడాలను తెలపండి?

8. కింది పట్టికను పరిశీలించి 5 లేదా 6 వాక్యాల్లో వ్యాఖ్యానించండి.

**భారతదేశంలో పరిశ్రమల వారీగా కార్మికుల వివరాలు, 2011-2012 (%)**

| రంగం | నివాస స్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | కార్మికులు |
| వ్యవసాయ | 67 | 9 | 44 | 63 | 49 |
| పారిశ్రామిక | 16 | 31 | 26 | 20 | 24 |
| సేవల | 17 | 60 | 30 | 17 | 27 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |

9. న్యాయమైన ప్రపంచీకరణ సాధనకోసం ప్రభుత్వం ఏ విధంగా కృషి చేయాలని నీవనుకుంటున్నావు?

10. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ఒక పేద కుటుంబానికి ఏయే వస్తువులను, ఎంత పరిమాణంలో, ఏయే ధరలకు అందిస్తుందో సేకరించి పట్టిక రూపంలో తెలపండి. ప్రజా పంపిణీ వ్యవస్థకు, ప్రజల ఆహార భద్రతకు మధ్య ఉన్న సంబంధం ఏమిటి?

## <u>విభాగం – III</u> 7×1 = 7

11. గోండ్వానా భూమి అంటే ఏమిటి?

12. గ్రామాల నుంచి పట్టణాలకు వలసలను తగ్గించడానికి నీవిచ్చే సూచనలు ఏమిటి?

13. ఈ పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి?




ఎ) గంగా, యమున నదులు ఏ నగరం వద్ద కలుస్తాయి?

బి) బ్రహ్మపుత్ర నది భారతదేశంలోని ఏయే రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది?

14. ''వ్యవస్థీకృత రంగంలో ఉపాధివృద్ధి... అభివృద్ధికి చిహ్నం'' దీన్ని సమర్థించండి?

15. మీకిచ్చిన తెలంగాణ పటంలో సరిహద్దు రాష్ట్రాలను గుర్తించండి?

16. భారతదేశం అభివృద్ధి చెందిన దేశం కావాలంటే మీ వంతు పాత్ర ఏమిటి?

17. సరళీకృత ఆర్థిక విధానం అంటే ఏమిటి?

## విభాగం – IV  10 × ½ = 5

18. ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ ఏ మండలంలో విజయవంతమైంది? ( )

ఎ) కల్వకుర్తి  బి) మెదక్  సి) జనగాం  డి) జహీరాబాద్

19. ఎరోట్రోపోలిస్ అంటే అర్థం ఏమిటి? ( )

ఎ) అకాశాన్నంటే బహుళ అంతస్తుల భవనాలున్న ఓడరేవు పట్టణాలు

బి) విమానాశ్రయ నగరాలు

సి) విభిన్న సంస్కృతులతో కూడిన విశ్వనాగరిక నగరాలు

డి) నౌక, విమానాల తయారీ పరిశ్రమలున్న ఆధునిక నగరాలు

20. జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని ఏ సంవత్సరంలో తెచ్చారు? ( )

ఎ) 2013  బి) 2014  సి) 2012  డి) 2011

21. అంతర్జాతీయ వాణిజ్యంలో సరళీకృత ఆర్థిక విధానాలు ఏర్పడేలా చూసే ఉద్దేశంతో పనిచేస్తున్న సంస్థ ఏది? ( )

ఎ) ప్రపంచ బ్యాంక్  బి) ఐఎంఎఫ్  సి) డబ్ల్యూటీవో  డి) ఐబీఆర్‌డీ

22. 2011–12లో స్థూల దేశీయోత్పత్తిలో సేవారంగం వాటా ఎంత ఉంది? ( )

ఎ) 20–30 శాతం  బి) 30–40 శాతం  సి) 50–60 శాతం  డి) 70 శాతం

23. 'టెరాయి' అంటే ఏమిటి? ( )

ఎ) గులకరాళ్లతో కూడిన భూస్వరూపం

బి) ఒండ్రు మట్టితో కూడిన పర్వతపాద ప్రాంతం

సి) పర్వతపాద భాగంలో ఏర్పడిన సన్నటి మేఖలతో కూడిన భూస్వరూపం

డి) చిత్తడి నేలలతో కూడిన భూస్వరూపం

24. తెలంగాణలో లింగ నిష్పత్తి ఎంత? ( )

ఎ) 988  బి) 978  సి) 972  డి) 982

25. కింది వాటిలో 'పంచదార పట్టీ'గా పిలిచే ప్రాంతంలో లేనిది? ( )

ఎ) జల్‌గావ్ బి) సాంగ్లి సి) సతారా డి) పూనా

26. మార్చి-ఏప్రిల్ నెలల మధ్య వచ్చే రుతువు ఏది? ( )

ఎ) వర్ష బి) శరత్ సి) గ్రీష్మ డి) వసంతం

27. కింది వాటిలో 'మెగాసిటీ' కానిది ఏది? ( )

ఎ) ముంబయి బి) ఢిల్లీ సి) హైదరాబాద్ డి) కోల్‌కతా

సమాధానాలు:

| | | | | |
|---|---|---|---|---|
| 18) డి | 19) బి | 20) ఎ | 21) సి | 22) సి |
| 23) డి | 24) ఎ | 25) ఎ | 26) డి | 27) సి |

sakshieducation.com